



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేవునిపల్లి లో కీర్తి శేషుల కాసర్ల శివరాజయ్య, జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ను శనివారం కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ప్రారంభించారు.

– కామారెడ్డి బ్యూరో




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం - ప్రజల కోసం

కామారెడ్డి

ఆదివారం 12 జనవరి 2025 www.prajajyothinews.com పేజీలు :04


# నామినెటెడ్ పోస్టుల్లో ..

# ఆశావాహులు..!




- సర్పంచ్, ఎంపీటీసీ, నామినేటెడ్ పదవులకు పెరుగుతున్న పోటీ
- అధికార పార్టీ కాంగ్రెస్ లో బడా నాయకుల హవా
- ఎమ్మెల్యే కు "దోస్తీ" ల వెల్లువ.?
- జోరుగా హుషారుగా కాంగ్రెస్ ఆశావాహులు..?

*రామారెడ్డి జనవరి 11 (ప్రజా జ్యోతి)*

అసెంబ్లీ ఎన్నికల్లో అంకితభావంతో పనిచేశాను హై హై నాయకా అంటూ గెలుపు కోసం కృషి చేశాను అనుకున్న ఫలితం వచ్చింది. మరి నాకేటి.. అంటూ నేతల సందడి మొదలైంది.సర్పంచ్ పదవీకాలం ముగుస్తుండడం, రానున్న ఏడాదిలోనే ఎంపీటీసీ, కౌన్సిలర్ ఎన్నికలు కూడా వస్తుండడం, మరోవైపు నామినేటెడ్ పదవులు లక్ష్యంగా గ్రామీణ, మండల,నియోజకవర్గ స్థాయి నేతలు అడుగులు ముందుకు వేస్తున్నారు.ఎల్లారెడ్డి ఎమ్మెల్యే ద్వారా తమ పదవుల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు.అని సమాచారం.ఒక్కసారి ఈ కొంగొత్త సందడికి తెర తీస్తే.!

**విజయ ప్రయత్నాలు చేశాం!**

అసెంబ్లీ ఎన్నికలలో గ్రామీణ స్థాయి నుంచి ప్రతి నాయకుడు కాంగ్రెస్ గెలుపు కోసం తన వంతు ప్రయత్నం చేశాడు. అందుకే గ్రామాలు మొదలుకొని పట్టణం దాకా ప్రతి చోట కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ కనిపించింది.గ్రామీణ స్థాయిలో ఉన్న సర్పంచులు, మాజీ సర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ వార్డు సభ్యులు, ఎంపీటీసీలు, వివరాలు 5లో..

## గుంతలు తీశారు.. డ్రైనేజీ నిర్మాణం మరిచారు



నాగిరెడ్డి పేట్, జనవరి11(ప్రజాజ్యోతి):మండల కేంద్రంలోని జాతీయ రహదారి రోడ్డు విస్తరణలో భాగంగా చేపట్టుతున్న డ్రైనేజీ కాలువ నిర్మాణ పనులు అస్తవ్యస్తంగా చేస్తున్నారు. దీంతో ప్రధాన రహదారుల్లో వ్యాపారం చేసుకొనే వ్యాపారులు చాల ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు పక్కకే ఉన్న దుకాణాల వద్ద నెల క్రితం డ్రైనేజీ కాలువ పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు గుంతలు తీశారు. అయితే గుంతలు తీసిన చోట డ్రైనేజీ కాలువ పనులు చేయకుండా వదిలేశారు. డ్రెయినేజీ వివరాలు3లో..

### కొత్త సంక్షేమ పథకాల క్షేత్ర పరిశీలన

## జాబితా తయారీ

**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



**కామారెడ్డి బ్యూరో, జనవరి 11 (ప్రజాజ్యోతి):**రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల పథకాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు క్షేత్ర పరిశీలన, జాబితా తయారీ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శనివారం వివరాలు3లో..

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత..



**నాగిరెడ్డి పేట్,జనవరి11(ప్రజాజ్యోతి):** మండలంలోని గోలిలింగాల గ్రామానికి చెందిన దుందిగల్ల నర్సింలుకు 60 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు కావడంతో మంజూరైన చెక్కును శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా చెక్కు మంజూరుకు కృషిచేసిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు బాధితుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంకట్ రాంరెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి దీవిటి కిష్టయ్య,క్రమశిక్షణ సభ్యులు రాంచంద్ర రెడ్డి,మండల యూత్ అధ్యక్షులు శ్రీరామ్ గౌడ్,మైనారిటీ ప్రెసిడెంట్ ఇమామ్ నాయకులు ఫారుక్,సాయగౌడ్ సంజీవులు,వసురం,సాయిలు,షాహీద్ పాషా,మధు,ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు గులాం హుస్సేన్,ఆయా గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు.

## బడి బయట పిల్లలు బడిలో ఉండాలి

**కామారెడ్డి బ్యూరో, జనవరి 11 (ప్రజాజ్యోతి)** బయట పిల్లలు బడిలో ఉండాలని ఎంపీ పి ఎస్ తలమడ్ల ప్రధానోపాధ్యాయులు రమేష్ కుమార్ గౌడ్ అన్నారు. బడి బయటి పిల్లల సర్వే లొ భాగంగా ఎంపీపీ ఎస్ తలమడ్ల ఉపాధ్యాయులు పౌల్ట్రీ ఫారం ను సందర్శించి బడికి దూరమైన 20 మంది విద్యార్థులను గుర్తించి వారికి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి ఎంపీపీస్ తలమడ్ల పాఠశాలలో చేర్పించడం జరిగింది. విద్యార్థులను పాఠశాలలో చేర్పించడానికి సహకరించిన పౌల్ట్రీ ఫారం డిజిఎం సుధాకర్ రెడ్డి , మేనేజర్ ఓబులేషకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు ఇట్టి కార్యక్రమం లో పాఠశాల రమేష్ కుమార్ గౌడ్ ఉపాధ్యాయుడు దుర్గాప్రసాద్ లు శ్రీ లింగం మరియు సాయిరెడ్డి పాల్గొన్నారు .

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత



**రామారెడ్డి జనవరి 11 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోనిరెడ్డి పేట గ్రామంలో పి. పెంటవ్వ కు సంబంధించిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రామారెడ్డి మండలం మాజీ జెడ్పిటిసి నారెడ్డి మోహన్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సాగౌడ్, రెడీయా నాయక్,శంకర్ కాంగ్రెస్ సీనియర్ కార్యకర్తలు, పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి



**రామారెడ్డి జనవరి 11 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలం బట్టు తండా గ్రామం లో చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి రామారెడ్డి ఎస్ఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం రామావత్ రవీందర్ (28) శుక్రవారం మధ్యాహ్నం గ్రామంలో గల దామర చెరువు లో చేపల వేటకు వెళ్ళాడు ప్రమాదవశాస్తూ నీటిలో మునిగి చనిపోయినాడు స్థానికులు జాలర్లు శుక్రవారం మధ్యాహ్నం నుండి మృతదేహం కోసం గాలించగా శనివారం మధ్యాహ్నం లభ్యమైంది. అతనికి ఇద్దరు భార్యలు పెద్ద భార్య లత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభిస్తున్నామని స్థానిక ఎస్సై నరేష్ తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

### -ప్రారంభించిన మండల కాంగ్రెస్ నాయకులు



**నాగిరెడ్డి పేట్, జనవరి11(ప్రజాజ్యోతి):** ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రోత్సాహంతో సంక్రాంతి పండుగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీధర్ గౌడ్,మండల నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు మార్గాన్ని ఎంచుకోకుండా క్రీడల్లో రాణించవలసిన అవసరం ఎంతైనా ఉందని క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శరీర ద్రాఢత్వానికి ఉపయోగపడతాయని యువకులు సన్మార్గంలో నడవడానికి ఉపయోగపడతాయని స్నేహపూరితమైన సంబంధాలు మెరుగుపడతాయని ఉద్దేశ్యంతో ఈ క్రీడాపోటీలు నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ టోర్నమెంట్ లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 12 జట్లు పాల్గొంటున్నాయని ఈ క్రీడలు మూడు రోజులు పాటు కొనసాగుతాయాని 14 వ తేదీన ఫైనల్ మ్యాచ్ ఉంటుందని వారు తెలిపారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన జట్టుకు మొదటి బహుమతిగా 7777/-రూ. రెండవ బహుమతిగా 5555/- రు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంకట్ రాంరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి దీవిటి కిష్టయ్య,క్రమశిక్షణ సభ్యులు రాంచంద్ర రెడ్డి,మండల యూత్ అధ్యక్షులు శ్రీరామ్ గౌడ్,మైనారిటీ ప్రెసిడెంట్ ఇమామ్ నాయకులు ఫారుక్ ,సాయగౌడ్ సంజీవులు,వసురం,సాయిలు,షాహీద్ పాషా,మధు,ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు గులాం హుస్సేన్,ఆయా గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు.




# దోమకొండ మండల కేంద్రంలో సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎఎస్పి చైతన్యరెడ్డి








**దోమకొండ, జనవరి 11 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి జిల్లా దోమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం ఏఎస్పీ చైతన్య రెడ్డి సీసీ కెమెరాలను ప్రారంభించారు ఈ సందర్భంగా ఏ ఎస్ పి చైతన్య రెడ్డి మాట్లాడుతూ, ఒక సీసీ కెమెరా వెయ్యి మంది పోలీసులతో సమానం అన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో నేరాలను అదుపు చేస్తున్నామన్నారు. సీసీ కెమెరా పై అవగాహన లేనివారు. నేరాల పాల్పడి, కేసులపాలై, కుటుంబాలను చిన్నాభిన్నం చేసి సమాజంలో చిన్నచూపు గురవుతున్నారని గుర్తు చేశారు, కామారెడ్డి జిల్లా నిఘా, నీడలో ఉందని గుర్తుంచుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరికి ఉందన్నారు పాత్రికేయులు, స్వచ్ఛంద సంస్థలు, ఎన్జీవోలు, మేధావులు, సీసీ కెమెరాలపై నిరక్షరాశులకు అవగాహన కల్పించాలని సూచించారు. తప్పు చేసిన వారు, తప్పించుకోకుండా సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు. దోమకొండ మండలం తోపాటు పోలీస్ స్టేషన్ గ్రామాలలో యువత అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వైనం నెలకొందని, వాటిని నిరోధించడానికి, ప్రతి గ్రామ పరిధిలోని, ప్రతి గ్రామంలో తమ వంతు కృషిగా, చేదోడు వాదోడుగా ఉంటూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాల్సిన బాధ్యత గ్రామస్తులపై ఉందన్నారు. సీసీ కెమెరా ఉందన్న భయంతో యువత చెడు అలవాట్లకు పాల్పడారని, గుర్తు చేశారు. బెల్ట్ షాపుల పై నిఘా ఉంచామన్నారు. దోమకొండ పోలీస్ స్టేషన్ ప్రశాంత వాతావరణం లో ఉందన్నారు. తప్పు చేసిన వారు ఎంతటి వారినైనా వదిలి పెట్టే సమస్య లేదన్నారు. తప్పు చేసిన వారి వైపు నుండి రాజకీయాలు చేయొద్దని నాయకులకు సూచించారు. మనం మంచిగా ఉంటేనే, మన సమాజం బాగుంటుందని, మన సమాజం బాగుంటే మనము మన కుటుంబాలు బాగుంటాయని, చెడు అలవాట్లకు పాల్పడకుండా ఇంటి యజమానులు, గ్రామస్తులు జాగ్రత్తగా ఉండాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఒకసారి కేసు నమోదు అయితే బంగారు భవిష్యత్తు అంధకారం అవుతుందన్నారు, సమాజం పై మంచి అవగాహన ఏర్పడేలా పెంచాలని తల్లిదండ్రులను కోరారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని, ఇచ్చిన వారిపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతిరోజు రోడ్డు ప్రమాదం జరుగుతుంటే ఆ కుటుంబంలో పడే బాధ వర్ణాలతీతంగా ఉంటుందని పేర్కొన్నారు. ఒకానొక సమయంలో మన తప్పు లేకుండానే, రాష్ డ్రైవింగ్ వల్ల ప్రమాదాలు జరిగన ఘటన లో చాలామంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారని, కామారెడ్డి జిల్లాలో అనేకంగా ప్రమాదాలు జరుగుతున్నాయని, పిల్లలకు బైకులు ఇచ్చేటప్పుడు, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి వాహనాలు ఇవ్వకూడదని పెద్దలకు, స్నేహితులకు, పరిశీలిస్తూ లీకు సూచించారు. సీసీ కెమెరాలతో నిఘావ్యవస్థ పటిష్టమవుతుందని ఏఎస్పీ చైతన్యరెడ్డి పేర్కొన్నారు. దోమకొండ పోలీస్ స్టేషన్లో శనివారం సీసీ కెమెరాల కంట్రోల్ రూం కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. గ్రామాల్లో, కాలనీలో ప్రజలు స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిక్కనూరు సీఐ సంపత్ కుమార్, బిక్నూర్ ఎస్సై ఆంజనేయులు,దోమకొండ ఈఛార్జ్ ఎస్ఐ సుబ్రహ్మణ్య చారి, దోమకొండ కోట సీనియర్ మేనేజర్ బాబ్జి, మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్, మాజీ సర్పంచ్ అంజలి, మాజీ ఎంపిటిసి నల్లపు శ్రీనివాస్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**– పాత్రికేయులకు సమాచారం ఇవ్వని దోమకొండ పోలీసులు!**

జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రతిష్టాత్మకంగా చేపట్టి దోమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో సిసి కెమెరాల ఏర్పాటుకు ఎంతో కృషిచేసి శనివారం ప్రారంభంచేందుకు ఎఎస్పీ చైతన్య రెడ్డి వస్తున్నారు అన్న సమాచారాన్ని, స్థానిక పోలీసులు దోమకొండ పాత్రికేయులకు సమాచారం ఇవ్వకుండానే ఒకరిద్దరితోనే కార్యక్రమం నిర్వహించారు. ఇలాంటి అధికారుల వల్ల సీసీ కెమెరాల అవగాహన కల్పించాలని ఉనతాధికారులు సూచిస్తున్నప్పటికీ స్థానిక పాత్రికేయులకు సమాచారం ఇవ్వకపోవడం. వారికి సమాచారం లేక న్యూస్ రాయకపోవడంతో అవగాహన కరువవుతోంది! ప్రతి పోలీస్ స్టేషన్ కు పాత్రికేయ గ్రూప్ ఉంటుంది, గ్రూప్లో సమాచారం ఇవ్వకపోవడంతో ఒకరిద్దరి పాత్రికేయులను తీసుకెళ్లి కార్యక్రమం నిర్వహించడం ఏమిటి నీ ప్రశ్నిస్తున్నారు?

# గుంతలు తీశారు..
# డ్రైనేజీ నిర్మాణం మరిచారు



**నాగిరెడ్డిపేట్, జనవరి11(ప్రజాజ్యోతి)**:మండల కేంద్రంలోని జాతీయ రహదారి రోడ్డు విస్తరణలో భాగంగా చేపట్టుతున్న డ్రైనేజీ కాలువ నిర్మాణ పనులు అస్తవ్యస్తంగా చేస్తున్నారు. దీంతో ప్రధాన రహదారుల్లో వ్యాపారం చేసుకొనే వ్యాపారులు చాల ఇబ్బందులు పడుతున్నారు.రోడ్డు పక్కకే ఉన్న దుకాణాల వద్ద నెల క్రితం డ్రైనేజీ కాలువ పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు గుంతలు తీశారు. అయితే గుంతలు తీసిన చోట డ్రైనేజీ కాలువ పనులు చేయకుండా వదిలేశారు. డ్రెయినేజీ కాలువ నిర్మాణం చేపట్టకపోవడంతో కస్టమర్లు దుకాణాలకు రాకుండా వీలు లేకుండా పోయింది. గుంతలు తీసీ డ్రైనేజీ నిర్మాణం చేపట్టకపోవడంతో వ్యాపారాలు పూర్తిగా నిలిచిపోయాయని దుకాణ యాజమాన్యులు వాపోతున్నారు. డ్రెయినేజీ కాలువలు కోసం గుంతలు కూడ 09 అడుగుల లోతు తీశారని, ప్రమాదవశాత్తు ఎమైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రజలు, వ్యాపారులు అంటున్నారు. గుంతలు తీసిన చోట పనులు పూర్తి చేస్తే అటు వ్యాపారులకు, ఇటు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని కాని కాంట్రాక్టరు చేసే పనులతో అందరూ నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రెయినేజీ కాలువలు కోసం గుంతలు తీసిన చోట క్రమ పద్ధతిలో పనులు చేసి వ్యాపారులకు ఇబ్బందులు లేకుండా చేసే బాధ్యత అధికారులు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



# కొత్త సంక్షేమ పథకాల క్షేత్ర పరిశీలన జాబితా తయారీ

### -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి బ్యూరో, జనవరి 11 (ప్రజాజ్యోతి)**:రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల పథకాలను సమర్ధవంతంగా అమలు చేసేందుకు క్షేత్ర పరిశీలన, జాబితా తయారీ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శనివారం అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతు భరోసా కార్యక్రమం క్రింద ఈ నెల 15 నాటికి సన్నాహక ఏర్పాట్లు పూర్తిచేయాలని అన్నారు. గుట్టలు, రోడ్లు, నలా కన్వర్షన్, భూసేకరణ, లే అవుట్, వ్యవసాయానికి యోగ్యంగా లేని భూములన పరిశీలించాలని తెలిపారు. ఈ నెల 16 నుండి 20 వరకు క్షేత్ర పర్యటన చేసి డేటా సిద్ధం చేయాలని తెలిపారు. గ్రామ సభలో చర్చించి తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద ఒక కుటుంబాన్ని ఒక యూనిట్ గా తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. భూమిలేని వ్యవసాయ కూలీలు కనీసం 20 రోజుల పాటు ఉపాధి హామీ పథకం క్రింద పనిచేసిన డేటా ను సిద్ధం చేయాలనీ తెలిపారు. ఆధార్ నెంబర్ మ్యాపింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ సభలో చర్చించి తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న వారు, గతంలో రేషన్ కార్డుల కొరకై దరఖాస్తు చేసుకున్న వారి డేటా ను సిద్ధం చేయాలనీ తెలిపారు. క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయాలని తెలిపారు. తుది నిర్ణయం గ్రామ, వార్డు సభలో చర్చించడం జరుగుతుందని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల సర్వే రేపటి లోగా పూర్తి చేయాలనీ కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ఎంపీడీఓ లు, మున్సిపల్ కమీషనర్ లు 5% సూపర్ చెక్ చేయాలని అన్నారు. ప్రతీ నియోజక వర్గానికి 3500 ఇళ్లు కేటాయించడం జరుగుతుందని,ఈ టెలీ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, %ణ% శ్రీనివాస్ రెడ్డి, సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఆర్డీఓ లు రంగనాథ్ రావు, ప్రభాకర్, పలు శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**తాడ్వాయి జనవరి 11(ప్రజా జ్యోతి)** తాడ్వాయి మండలం చిట్యాల గ్రామంలో శనివారం రోజున ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశాల మేరకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేయడం జరిగిందని ఏఎంసి వైస్ చైర్మన్ జక్కుల రాజిరెడ్డి తెలిపారు. మాసుల మౌనిక 32000, వజ్జపల్లి రాజమణి 22000 ,గడ్డమీద నరేష్ 12000 వీరికి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇది ప్రజా పాలన ప్రజల ప్రభుత్వం అని తెలిపారు. ప్రజా పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ రాబోయే స్థానిక ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ బలాన్ని నిరూపించుకోవాలని తెలిపారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ ప్రతి కార్యకర్తకు, ప్రజలకు అండగా ఉంటున్నాడని తెలిపారు. చెక్కులు అందుకున్న వారు ఎమ్మెల్యే మదన్మోహన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండలం అధ్యక్షుడు వెంకట్ రెడ్డి ఏఎంసీ వైస్ చైర్మన్ జక్కుల రాజిరెడ్డి, మండల కోఆర్డినేటర్ పులి బాబు, గణిశ్యామ్ కిషన్రావు, లక్ష్మణ్ చారి ,మాజీ ఉప సర్పంచ్ సుధాకర్ రావు, మండల మహిళా అధ్యక్షురాలు బాలం బాయ్, గ్రామ అధ్యక్షురాలు విజయ, మ్యడం కిషన్, మాజీ సర్పంచ్ కవితా బాలయ్య,బాలయ్య, ప్రభాకర్ దుర్గయ్య, ఎల్లా గౌడ్, సాకలి రాజయ్య, ప్రతాప్ రెడ్డి, కోటగిరి మురళి చారి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ మహిళా కార్యకర్తల సమావేశం



**రామారెడ్డి జనవరి 11 (ప్రజా జ్యోతి)**రామారెడ్డి మండలం పోసానిపేట్ గ్రామం లో శనివారం కాంగ్రెస్ మహిళల సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశంలో భాగంగా ఎల్లారెడ్డి నియోజక వర్గం మహిళా అధ్యక్షురాలు అరుణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.రామారెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ గౌడ్,సాగర్,విలేజ్ అధ్యక్షుడు నరేంద్ర మొలిగే ఏఎంసీ డైరెక్టర్ సత్యం, విలేజ్ సభ్యులు సుద్దాల బాల్రాజ్, జగన్, ఆరుట్ల శంకర్, యూత్ సభ్యులు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. సమావేశంలో స్థానికని నియోజకవర్గం కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు అరుణ మహిళ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.

# ప్రజా పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు

### - మండల ఉపాధ్యక్షుడు గైనీ శివాజీ



**తాడ్వాయి జనవరి 11(ప్రజా జ్యోతి)**ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ న్ ఆదేశాల మేరకు సంగోజి వాడి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇస్తున్న పథకాలను గడపగడపకు వెళ్లి ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఎమ్మెల్యే మదన్మోహన్ చేస్తున్న మంచి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది. ప్రజా పాలన ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను ఎంపీటీసీ జెడ్పిటిసి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి ,మండల కోఆర్డినేషన్ సభ్యులు మోహన్ రెడ్డి, సంజీవులు, మండల ఉపాధ్యక్షులు గైని శివాజీ ,గ్రామ అధ్యక్షుడు లింగం, యూత్ అధ్యక్షులు ప్రశాంత్, ఆసిఫ్, రఫీ, సత్యం ,శంకర్, రాములు, రాజయ్య, హామీద్ ,రాజు, ఆనంద్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారం





**రామారెడ్డి జనవరి 11 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ఆయా బూతుల వారిగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు ఇంటింటా గడపగడపకు ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ప్రజలకు చేరువలో అర్థమయ్యే విధంగా ప్రభుత్వం గతంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందుబాటులో అందే విధంగా కృషి చేయడానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గొల్లపల్లి లక్ష్మా గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ రావుఫ్, రవీందర్ గౌడ్, మండల సీనియర్ నాయకులు నామాల శంకర్, రామస్వామి, నామాల శ్రీను, శ్రీశైలం, జెసిబి శేఖర్, సిహెచ్ కిషన్, గోపి, హెూలీ మామ, గంగరాజం గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# చెట్టుకు ఢీ కొన్న ఆటో.. ముగ్గురికి తీవ్రగాయాలు



**నాగిరెడ్డిపేట్, జనవరి11 (ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని ధర్మారెడ్డి గ్రామం నుండి మాలుతుమ్మెద గ్రామానికి వెళ్తున్న ఆటో ప్రమాదశాత్తు చెట్టును ఢీ కొట్టడంతో ముగ్గురు కూలీలు గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ధర్మారెడ్డి గ్రామానికి చెందిన కొంత మంది కూలీలు మాల్తుమ్మెద గ్రామానికి వరి నాట్లు వేయడానికి ఆటోలో వెళ్తుండగా ప్రమాదశాత్తు మాల్తుమ్మెద గ్రామంలోని రైస్ మిల్ దగ్గర ఆటో చెట్టును ఢీకొట్టడంతో ధర్మారెడ్డి గ్రామానికి చెందిన అయ్యపల్లి లావణ్య,బాలమని,సునీతలకు తీవ్ర గాయాలయ్యాయని చికిత్స నిమిత్తం మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో తరలించినట్లు స్థానికులు తెలిపారు. సునీత తీవ్రంగా గాయపడడంతో మెరుగైన చికిత్స కోసం మెదక్ ఆసుపత్రికి తరలించినట్లు వారు తెలిపారు. గాయపడిన వారికి పరామర్శ ఆటో ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని నాగిరెడ్డిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీదర్ గౌడ్ పరామర్శించారు. ఆసుపత్రిలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్ ని కోరారు. అయన వెంట నాయకుడు శ్రీరాం గౌడ్ ఉన్నారు

## పి ఆర్ టి యు తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరించిన కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి



**తాడ్వాయి జనవరి 11(ప్రజా జ్యోతి)** పి ఆర్ టి యు తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణలో భాగంగా కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర గొప్పదని దానికి అనుగుణంగా అందరూ కృషిచేసి ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు అంబీర్ మనోహర్రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జనపాల లక్ష్మి రాజం, రాష్ట్ర జిల్లా బాధ్యులు ప్రభాకర్, గిరి, సురేందర్, వెంకట్, ఎల్లా గౌడ్, సభత్ కృష్ణ, సునీల్, బాలచంద్రం ,శుభరత్నం , తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారం

### మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి
### ఏఎంసీ వైస్ చైర్మన్ జక్కుల రాజిరెడ్డి



**తాడ్వాయి, జనవరి 11(ప్రజా జ్యోతి)** తాడ్వాయి మండలం చిట్యాల గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు ఇంటింటా, గడపగడపకు పథకాలను వివరిస్తూ ప్రజలకు అర్థమయ్యే విధంగా తెలియడం జరిగిందని మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి,ఏఎంసి వైస్ చైర్మన్ చెక్కుల రాజిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు ఇంటింటికి , అందుబాటులో అందే విధంగా కృషి చేస్తున్నామని కాంగ్రెస్ సీనియర్ నాయకులు తెలిపారు. అలాగే ఎమ్మెల్యే మదన్మోహన్ మండలంలోని ఎల్ఓసిలు సిఎంఆర్ ఆఫ్ చెక్కులు అధికంగా ఇప్పించడం జరిగిందని తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్ రెడ్డి ,ఏఎంసీ వైస్ చైర్మన్ జక్కుల రాజిరెడ్డి, గనిశం కిషన్ రావు, మాజీ ఉపసర్పంచ్ సుధాకర్ రావు, మహిళా మండలి అధ్యక్షురాలు బాలం బాయ్, లక్ష్మణ్ చారి, మేడం కిషన్, రాజయ్య, బాలయ్య, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కామారెడ్డి మున్సిపల్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు

- మున్సిపల్ నిబంధనలను అతిక్రమించి ఏర్పాటు చేసిన, అనుమతి లేకుండా నిర్మించిన పట్టించుకునే నాథుడే లేదు?
- కలెక్టర్ స్పందించాలి!
- గతంలో పనిచేసిన మున్సిపల్ కమిషనర్లు నోటీసులు ఇచ్చిన, సీజ్ చేసిన యధావిధిగా కొనసాగింపు.
- హైకోర్టు ఆదేశాలు బేఖాతర్?











**కామారెడ్డి బ్యూరో, జనవరి 11 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పై పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ నిబంధనల ను తుంగలో తొక్కి అనుమతి లేకుండా నిర్మించిన పట్టించుకునే అధికారి లేరు. కలెక్టర్ స్పందించి అక్రమార్కుల ను నియంత్రించాల్సిన బాధ్యత ఆయనపై ఉంది! కామారెడ్డి పట్టణం లోని నిజాంసాగర్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన కిసాన్ క్లాత్ షాపింగ్ మాల్ చుట్టూ ఉచ్చు బిగిస్తుంది. మున్సిపల్ నిబంధనలను అతిక్రమించి ఏర్పాటు చేసినట్లు, అనుమతి లేకుండా నిర్మించిన భవన నిర్మాణాలకు 2019లో అప్పటి కలెక్టర్ తేజ స్ నందాలాల్ వేసిన సీల్ చేసిన విషయం విధితమే. అప్పట్లో కలెక్టర్ కిసాన్ క్లాత్ యజమాన్యం నిబంధనలు అతిక్రమించారని పేర్కొన్నారు. 2022లో కేసు నమోదు కావడం కలెక్టర్ స్పందిస్తే గాని మున్సిపల్ అధికారులు స్పందించకపోవడం హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలని మున్సిపల్ అధికారులకు ఉత్తర్వులు జారీ చేసిన అధికారులు సకాలంలో అమలు చేయకపోవడం తో సామాన్య పౌరులు స్పందించి కలెక్టర్కు, కమిషనర్ కు, చీఫ్ సెక్రటరీకి ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ ఆదేశాలతో మున్సిపల్ అధికారులు ఆగమేఘాల మీద వచ్చి కిసాన్ మాల్లో గతంలో ఐఏఎస్ అధికారి వేసిన సిల్ స్థానాలలో సెల్లార్,మెట్లు, లిఫ్టు, సెల్లార్ కిందికి వెళ్లే భాగంలో సీల్ వేశారు. కానీ ఈ క్రమంలో కలెక్టర్ వేసిన సిల్ ను తొలగించిన వారిపై మున్సిపల్ కమిషనర్ సుజాత ఎవరిపైన పోలీసులకు ఫిర్యాదు చేయకపోవడం వల్ల పోలీసులు కేసు నమోదు చేయలేదని చెప్పారు. ఈ సీన్లు మున్సిపల్ కమిషనర్, రెవిన్యూ అధికారి, పోలీస్ సిబ్బంది సహకారంతో మూడు శాఖల అధికారులు కలిసి సిల్వేడం జరిగింది. మున్సిపల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు కిసాన్ షాపింగ్ మాల్ కొలతలు తీసుకొని అక్రమ నిర్మాణాల కొలతలు తీసుకెళ్లడం జరిగింది. మున్సిపల్ రోడ్డు మున్సిపల్ రోడ్ లో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ బిగించడం షాపింగ్ మాల్ కు పార్కింగ్ సౌకర్యం లేకపోవడం వల్ల చౌరస్తాలో గతంలో ప్రమాదం జరగడం పార్కింగ్ సౌకర్యం లేకుండా సెల్లార్ నడపకూడదని ప్రమాదాలు జరిగితే కిసాన్ షాపింగ్ మాల్ బాధ్యత వహించవలసి ఉంటుందని అధికారులు నోటీసులు ఇవ్వడం జరిగింది. అగ్నిమాపక అధికారులు ఇటీవలనే నోటీసు ఇవ్వడం జరిగింది. ఇలా కిసాన్ షాపింగ్ మాల్ చుట్టూ ఉచ్చు బిగుస్తుంది. పట్టణంలో ఎన్నో షాపింగ్ మాల్స్ ఉన్నప్పటికీ కిసాన్ షాపింగ్ మాల్ వివాదాలకు కేంద్రబిందువైంది. మున్సిపల్ అనుమతి లేకుండా నిర్మించిన నిర్మాణాలను 26 10 2019 న అప్పటి కామారెడ్డి జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ ఐఏఎస్, స్థానిక మున్సిపల్ కమిషనర్ అనుమతి లేకుండా నిర్మించిన నిర్మాణాలైనా సెల్లార్ లిఫ్ట్ మెట్లు సెల్లార్ కింది భాగానికి వెళ్లే మెట్లకు లక్కతో సీజ్ చేయడం జరిగింది. కలెక్టర్ లక్కతో వేసిన సిల్లు హైకోర్టు ఉత్తర్వులు గాని ఉన్నతాధికారుల ఆదేశాలు గాని లేకుండానే కిసాన్ క్లాత్ యజమాన్యం సిల్ తొలగించి వాడకంలోకి తీసుకురావడం తో ఈ విషయం కామారెడ్డి పట్టణానికి చెందిన సీనియర్ మాజీ జర్నలిస్ట్ లిఖితపూర్వకంగా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, చీఫ్ సెక్రటరీ లకు ఫిర్యాదు చేయడంతో 2022 లో కామారెడ్డి పట్టణ పోలీసులు 18 10 2022న స్థానిక పోలీసులు కేసు నమోదు చేయడం జరిగింది. ఎఫ్ఐఆర్ నెంబర్ 41/ 22 నా కేసు నమోదు చేయడం జరిగింది అంతేకాకుండా షాపింగ్ మాల్ కి వచ్చే వారికి పార్కింగ్ సౌకర్యం లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు షాపింగ్ మాల్ యజమాన్యం వారికున్న పలుకుబడి ఉపయోగించి నిబంధనలను అతిక్రమించి లోకల్ సిస్టం ను గుప్పిట్లో పెట్టుకొని వారికి అనుకూలమైన విధంగా అధికారులు వ్యవహా రిస్తున్నారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. తోపుడుబండ్లను పెట్టుకునే వారికి పై చట్టాలను పటిష్టంగా అమలు చేసే అధికారులు చట్టాల గురించి అవగాహన ఉండి చట్టాలనే లెక్కచేయకుండా వారికి నచ్చిన విధంగా వ్యవహా రిస్తున్న కిసాన్ క్లాత్ యజమాన్యానికి స్థానిక మున్సిపల్ అధికారులు పట్టణ ప్రణాళిక అధికారులు కమిషనర్ లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. డబ్బు పలుకుబడి అధికారం ఉన్న కిసాన్ క్లాత్ యజమాన్యం కునిర్మాణదారులు ఎలాంటి మున్సిపల్ నిబంధనలు పాటించకుండా నిర్మాణాలు జరుగుతున్న వాటిపై కన్నెత్తి కూడా చూడరని పలువురు విమర్శిస్తున్నారు.

# కామారెడ్డి ఆర్కే, ఎస్ ఆర్కే కళాశాలల్లో ఘనంగా సంక్రాంతి సందర్భంగా రంగోలి పోటీలు...

**కామారెడ్డి బ్యూరో, జనవరి 11 (ప్రజాజ్యోతి):** సంక్రాంతి పండుగ తెలంగాణ పండగ కాకపోయినప్పటికీ తెలుగు ఐ ఉందని, తెలంగాణలో ఆంధ్ర వలస లతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ విడిపోయినప్పటికీ ఎలాంటి కల్మషం లేకుండా తోబుట్టువుల 10 సంవత్సరాల నుండి కలిసివుండి ప్రతి సంవత్సరం తెలంగాణ నుండి ఆంధ్రకు ప్రత్యేక రైళు ,, ప్రత్యేక బస్సులు, ఏర్పాటుచేసిన తెలంగాణ ప్రభుత్వం, అందుకు అనుగుణంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అన్నదమ్ములు కలిసి ఉన్నాయి. శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్కే గ్రూప్ ఆఫ్ కళాశాలల ఆధ్వర్యంలో ఆర్కే, ఎస్ ఆర్కే కళాశాలల్లో సంక్రాంతి సందర్భంగా రంగోలి పోటీలు నిర్వహించారు. సుమారు వంద మంది విద్యార్థులు ముగ్గుల పోటీల్లో పాల్గొనగా వీరిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను కళాశాలల వారీగా ఆర్కే గ్రూప్ కరస్పాండెంట్ అండ్ సీఈవో జైపాల్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు వారి ప్రతిభను ఉపయోగించి వేసిన ఈ ముగ్గులు విభిన్న అంశాలను ప్రతిబింబించేలా ఉన్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం, ఆంధ్రప్రదేశ్ సంయుక్తంగా సోదర భావంతో సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకుంటున్నాయని, అందుకు అనుగుణంగా పాఠశాల లు, కళాశాలలో ఇతరత్రా సెంట్రింగ్ ముగించుకొని, సంక్రాంతిని తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ లో రెండు రాష్ట్రాలు ఘనంగా నిర్వహించుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ సైదయ్య, దత్తాత్రి, నవీన్, శంకర్, నరేశ్, గోవర్ధన్ రెడ్డి, గంగాధర్, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్స్, ఏవో, మహిళా అధ్యాపకులు విజయలక్ష్మి, శ్రీవాణి, మమత తదితరులు పాల్గొన్నారు.



# నామినేట్ పదవుల్లో ఆశావాహులు..!

**నామినేట్ పదవుల యుద్ధం నాయకుల తాపత్రయం..?**
**- సర్పంచ్, ఎంపీటీసీ, నామినేటెడ్ పదవులకు పెరుగుతున్న పోటీ**
**- అధికార పార్టీ కాంగ్రెస్ లో బడా నాయకుల హవా**
**- ఎమ్మెల్యే కు "దోస్తీ"ల వెల్లువ.?**
**- జోరుగా హుషారుగా కాంగ్రెస్ ఆశావాహులు..?**



**రామారెడ్డి జనవరి 11 (ప్రజా జ్యోతి)** అసెంబ్లీ ఎన్నికల్లో అంకితభావంతో పనిచేశాను హై హై నాయకా అంటూ గెలుపు కోసం కృషి చేశాను అనుకున్న ఫలితం వచ్చింది. మరి నాకేటి.. అంటూ నేతల సందడి మొదలైంది.
సర్పంచ్ పదవీకాలం ముగుస్తుండడం, రానున్న ఏడాదిలోనే ఎంపీటీసీ, కౌన్సిలర్ ఎన్నికలు కూడా వస్తుండడం, మరోవైపు నామినేటెడ్ పదవులు లక్ష్యంగా గ్రామీణ, మండల, నియోజకవర్గ స్థాయి నేతలు అడుగులు ముందుకు వేస్తున్నారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే ద్వారా తమ పదవుల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. అని సమాచారం. ఒక్కసారి ఈ కొంగొత్త సందడికి తెర తీస్తే.!

**విజయ ప్రయత్నాలు చేశాం!**
అసెంబ్లీ ఎన్నికలలో గ్రామీణ స్థాయి నుంచి ప్రతి నాయకుడు కాంగ్రెస్ గెలుపు కోసం తన వంతు ప్రయత్నం చేశాడు. అందుకే గ్రామాలు మొదలుకొని పట్టణం దాకా ప్రతి చోట కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ కనిపించింది.
గ్రామీణ స్థాయిలో ఉన్న సర్పంచులు, మాజీ సర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ వార్డు సభ్యులు, ఎంపీటీసీలు, మాజీలు, అలాగే ఓటు బ్యాంకు ఉన్న నాయకులు, ఆశావాహులు, పురపాలికలో మాజీ కౌన్సిలర్లు ఇలా ప్రతి ఒక్కరు పార్టీ విజయం కోసం తమ కోసం కృషి చేశామని సీనియర్ నాయకుల గొంతెమ్మ కోరికలు.
ఎమ్మెల్యే కూడా అందరిని ఒక తాటి మీదకు తెచ్చి ముందుకు నడిపించాలని తాపత్రయం. పార్టీ కోసం పని చేస్తే అధికారంలోకి వచ్చేది మనమే కాబట్టి అందరికీ భవిష్యత్తు ఉంటుందని హామీ ఇచ్చారు. అని ఆశావాహులు ఆశపడడంలో సందేహం లేదు.
దీనితో ఎన్నికలు విజయవంతంగా ముగిసిన నేపథ్యంలో సహజంగానే అధికార పార్టీ మీద ఒత్తిడి కారణంగా పదవుల కోసం ఎమ్మెల్యే చుట్టూ ప్రదక్షిణలు చేసేందుకు నాయకులు పెద్ద ఎత్తున ముస్తాబయ్యారు.

**మొదలైన 'పంచాయతీ'..?**
ప్రథమంగా ప్రస్తుతం పంచాయతీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నాయకులు పావులు కదుపుతున్నారు. సర్పంచ్ ఎన్నికల పదవీకాలం ముగుస్తుండడంతో ఎన్నికల శంఖారావం మోగుతుంది. అని గ్రహించిన గ్రామీణ నాయకులు తాము ఆశించిన పదవుల కోసం ఎమ్మెల్యే మీద ఒత్తిడి తెచ్చేందుకు,సిద్ధమవుతున్నారు. అలాగే నామినేటెడ్ పదవులు , ఇతర పదవులకు కూడా పోటీ మొదలైంది. అయితే ఒక్కరే రంగంలో ఉన్నచోట ఎలాంటి సమస్య లేదు. కానీ కొన్ని చోట్ల ఒకే పార్టీ నుంచి ఇద్దరు ముగ్గురు పోటీ పడుతుండటం అధికార పార్టీలో సమస్యగా కనిపిస్తుంది.

**ఆశవాదులలో బుజ్జగింపులు..!**
వీరిని బుజ్జగించి దారికి తీసుకురావడం అనేది పార్టీకి సమస్యగా మారే అవకాశం ఉంది. ఇదిలా ఉంటే కొంత మంది పేరు ఉన్న నాయకులు ఇతర పార్టీల నుంచి బయటకు వచ్చి అధికార పార్టీలో నుంచి మద్దతు పొందేందుకు చూస్తున్నారు. దీనితో ఇప్పటి దాకా పార్టీకి సేవలు అందించిన నాయకులు భయపడుతున్నారు. ఎన్నికల కల్లా పోటీదారుల సంఖ్య మరింత పెరిగే అవకాశం కనిపిస్తుంది. మరి అధికార పార్టీ దీనిని ఎలా తట్టుకుంటుందో, రంగంలోకి ఎవరిని దించుతుందో అన్నది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

**తగ్గేదేలే నామినేటెడ్ పదవి కావాలి..!**
దీనితో పాటు సహజంగా కాంగ్రెస్ పార్టీలో కూడా పోటీ లేకపోలేదు. ఆ పార్టీ నుంచి కూడా ఆశావాహులు ఇప్పటినుంచి ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. మరోవైపు ఆ పార్టీ నాయకులు కూడా ఎలాగైనా సర్పంచ్ స్థానాలను దక్కించుకొని తమ ఉనికిని నిలబెట్టుకోవాలని ప్రయత్నిస్తున్నారు. ఎందుకంటే గత రెండు ఎన్నికల్లో సర్పంచ్ స్థానాలను అత్యధికంగా ఆ.. పార్టీయే నిలబెట్టుకుంది. ఈ విడత కూడా అదే సంప్రదాయాన్ని కొనసాగించాలని కసితో నాయకులు ఉన్నట్లు తెలుస్తోంది. దీనితో ప్రత్యర్థుల ద్వారా కాంగ్రెస్ కు గట్టి పోటీ అయితే తప్పదు.

**గెలుపు గుర్రాల ఎంపిక..!**
ఇలాంటి సమయంలోనే గెలుపు గుర్రాలను ఎంపిక చేయాలా, పార్టీ కోసం చిత్తశుద్ధితో పనిచేసిన వారికి అవకాశం ఇవ్వాలా అన్న సవాలు అధికార పార్టీకి తప్పదు. మరి దీనిని అధికార పార్టీ ఎలా ఎదుర్కొంటుందో, అత్యధిక స్థానాలలో ఇలా జెండా పాతుతుందో అన్నది చూడాలి. ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలకు సవాలుగా మారనుందా..? నామినేటెడ్ పదవుల వ్యూహ ప్రతి వ్యూహాలు ఎలా ఉంటాయి అన్నది ప్రస్తుతం ఆసక్తిని రేపుతున్న అంశం. అదేవిధంగా ఇటీవలే అసెంబ్లీ ఎన్నికల్లో దుమ్మురేపిన ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యేల అండదండలు చూసుకొని రెచ్చిపోతున్న కార్యకర్తలు కొందరు ఎమ్మెల్యేల అండదండలు ల పై అనుచరులు చాలామంది గ్రామాల్లో ఆశలు పెట్టుకుని కళ్ళల్లో ఒత్తులు వేసుకొని దిగులుగా చూస్తున్నారు. పార్టీ కోసం కష్టపడిన ఆశావాహులు కామారెడ్డి జిల్లాలో నామినేటెడ్ పదవుల కోసం సిద్ధమవుతున్న వారు. ఈ సీనియర్ నాయకులు జిల్లాలోని నామినేట్ పదవుల కోసం ఎమ్మెల్యేల దృష్టిలో ఉన్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

# సహజ సంక్రాంతి

'సం-క్రాంతి' అనే పదంలో 'సం' అంటే 'శుభం' అని, 'క్రాంతి' అంటే 'పరివర్తన' లేదా 'విప్లవం' అని అర్థం. 'సంక్రాంతి' అంటే శుభకరమైన పరివర్తన తెచ్చే రోజు. సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడాన్ని 'మకర సంక్రమణం' అంటాం. ఆ రోజు నుంచి ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభమవుతుంది.

**సహజ సంక్రాంతి**
'సం-క్రాంతి' అనే పదంలో 'సం' అంటే 'శుభం' అని, 'క్రాంతి' అంటే 'పరివర్తన' లేదా 'విప్లవం' అని అర్థం. 'సంక్రాంతి' అంటే శుభకరమైన పరివర్తన తెచ్చే రోజు. సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడాన్ని 'మకర సంక్రమణం' అంటాం. ఆ రోజు నుంచి ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభమవుతుంది. అప్పటివరకూ దక్షిణ దిక్కున ప్రయాణించిన సూర్యుడు తన దిశను మార్చుకొని... ఉత్తర దిక్కులో సంచారం మొదలు పెడతాడు. సూర్యుడి గమనం మారడం వల్ల... వాతావరణంలో మార్పులు వస్తాయి.
సమస్త సృష్టికి ఆధారభూతుడు సూర్య భగవానుడు. ఆయన అనుగ్రహం లేకపోతే మానవాళికి మనుగడ లేదు. తను నిరంతరం మండుతూ సమస్త విశ్వానికి మేలు చేకూరుస్తాడు. ఇతరులకు ఆనందం కలిగిస్తాడు. ఈ గుణాలు మనలో పెంపొందించుకుంటే అహంకారానికి తావుండదు. రాత్రి చీకటి వల్ల మనం నిద్రావస్థలో ఉంటాం. సూర్యుడు ఉదయించాక... ఆయన ప్రకాశం వల్లనే పనులన్నీ జరుగుతాయి. కాబట్టి అన్ని కార్యాలను ప్రభావితం చేసేది సూర్యుడే. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే... మిగిలిన పండుగలన్నీ చంద్రుని గమనం ఆధారంగా జరుపుకొంటే... సంక్రాంతిని సూర్య గమనాన్ని పరిగణనలోకి తీసుకొని జరుపుకొంటాం. అందుకే ఇది చాలా ముఖ్యమైన రోజు.

**పెద్ద పండుగ**
సంక్రాంతి పండుగ సమయానికి ధాన్యం పొలాల నుంచి ఇంటికి చేరుకుంటుంది. చేతికి వచ్చిన పంటను చూసి రైతులు ఆనందంతో పొంగిపోతారు. కొత్త బియ్యానికి బెల్లం



జోడించి పరమాన్నం, అప్పాలు, అలాగే అరిసెలు, చక్కిలాలు లాంటివి తయారు చేస్తారు. తమిళనాడులో కొత్త బియ్యంతో పొంగలి చేస్తారు, అందుకే ఈ పండుగను అక్కడ 'పొంగల్' అని పిలుస్తారు. పంటను ప్రసాదించిన దేవుడికి ధన్యవాదాలు తెలుపుతూ... తాము తయారు చేసిన వాటిని నైవేద్యంగా సమర్పిస్తారు. ఈ పండగ సందర్భంగా ప్రకృతిని, పశువులను కూడా పూజిస్తారు. మొదటి రోజున భోగీ, రెండో రోజు మకర సంక్రాంతి మూడో రోజు కనుమ... మొత్తంగా ఇది ప్రధానమైన పండుగ. పల్లెల్లో దీన్ని ఎంతో ఘనంగా నిర్వహిస్తారు. ధాన్య లక్ష్మికి స్వాగతం చెప్పడానికి ఇంటి గుమ్మాలను మామిడి కొమ్మలతో, పూల దండలతో, వాకిళ్ళను రంగవల్లులతో, వాటిలో ఆవు పేడతో చేసిన గొబ్బెమ్మలతో అంలకరిస్తారు. సంక్రాంతి జానపద కళా సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుంది. హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, రంగవల్లుల పోటీలు తదితరాలు ఇప్పటికీ సజీవంగా ఉన్నాయి. మూడో రోజు కనుమ రైతులకు అత్యంత ప్రీతిపాత్రమైనది. వ్యవసాయంలో చేదోడువాదోడుగా ఉంటూ ధాన్య రాశులను ఇంటికి తీసుకురావడానికి సహాయం చేసిన పశువులకు కృతజ్ఞతతో పూజలు జరుపుతారు.

సమతుల్యత ప్రధానం
మానవ చరిత్రలో సంభవించిన అనేక విప్లవాల గురించి మనకు తెలుసు. రాజకీయపరమైనవీ, అసమానతల నిర్మాణం కోసం ఉద్దేశించినవి అయిన ఇలాంటి విప్లవాలతో ఎన్నో సమస్యలకు పరిష్కారాలు సాధ్యమయ్యాయి. కానీ మానవులు సంపూర్ణమైన ఆధ్యాత్మిక ఉన్నతి మాత్రం సాధ్యపడలేదు. అది జరగాలంటే మనలో అంతర్గతంగా విప్లవం లేదా పరివర్తన రావాలి. అలాంటి పరివర్తనకు మనలో నిగూఢంగా ఉన్న మాతృశక్తి అయిన కుండలీని శక్తి మనకు చాలా సాయం చేస్తుంది. సహజయోగ ధ్యాన సాధన ద్వారా లభించే ఆ అంతర్గత పరివర్తనే సహజ సంక్రాంతి. మన సూక్ష్మ శరీరంలో సూర్యుడి స్థానం మన నుదుటి భాగంలోని ఆజ్ఞాచక్రంలో ఉంటుంది. ముందుగా దాన్ని శుభ్రపరచుకోవడం చాలా ముఖ్యం. ఎందుకంటే అది సూర్యుడి ద్వారా ప్రభావితం అవుతుంది. ఆజ్ఞాచక్రం సరిగ్గా లేకపోతే మనకు చాలా త్వరగా కోపం వస్తుంది. మనలో క్షమాగుణాన్ని పెంపొందించుకోవడం ద్వారా మాత్రమే ఆజ్ఞాచక్రాన్ని శుభ్రంగా ఉంచుకోగలం. అందుకే క్షమాగుణం అలవరచుకోవడం చాలా ముఖ్యం. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే... సూర్యచంద్రుల గమన ప్రభావం మన పై బాహ్యంగానే కాదు... అంతర్గత సూక్ష్మ శరీర వ్యవస్థ మీద కూడా ఉంటుంది. మనలో ఎడమవైపున 'ఇడానాడి' అంటే చంద్రనాడి, కుడివైపు 'పింగళానాడి' అంటే సూర్యనాడి ఉంటాయి. సూర్యనాడి క్రియాశక్తిని, చంద్రనాడి ఇచ్ఛాశక్తిని సూచిస్తాయి. మనం శక్తికి మించిన పని చేసినప్పుడు లేదా అతిగా ఆలోచిస్తున్నప్పుడు కుడి భాగం మీద భారం పడుతుంది. శరీరంలో ఉష్ణం ఎక్కువై అది బలహీనపడుతుంది. ఇక ఏ పనీ చేయాలనే కోరిక లేకుండా, ఎప్పుడూ సోమరితనంతో ఉండేవారిలో చంద్రనాడికి, అంటే ఎడమ పార్శ్వానికి సంబంధించి నసమస్యలు వస్తాయి. 'అతి సర్వత్ర వర్జయేత్' అన్నట్టు ఏదీ అతిగా ఉండకూడదు. దీనివల్ల మనలో ఉండే సహజమైన సమతుల్యత విచ్ఛిన్నం అవుతుంది. కాబట్టి మనలోని సూర్యనాడిని, చంద్రనాడిని ప్రతి నిత్యం ధ్యానం ద్వారా సమతుల్యస్థితిలో ఉంచుకోవాలి. అది సహజయోగ ధ్యానం ద్వారా సాధ్యమవుతుంది.
సంపూర్ణమైన ఆధ్యాత్మిక ఉన్నతి సాధించాలంటే మనలో అంతర్గతంగా విప్లవం లేదా పరివర్తన రావాలి. అలాంటి పరివర్తనకు మనలో నిగూఢంగా ఉన్న మాతృశక్తి అయిన కుండలీని శక్తి మనకు చాలా సాయం చేస్తుంది. సహజయోగ ధ్యాన సాధన ద్వారా లభించే ఆ అంతర్గత పరివర్తనే సహజ సంక్రాంతి.